India and Pakistan exchanged list of Nuclear Installations

January 01, 2022

అణు స్థాపన కేంద్రాల జాబితాను ఇచ్చిపుచ్చుకున్న భారత్ మరియు పాకిస్థాన్

జనవరి **01, 2022**

భారత్ మరియు పాకిస్థాన్ తమ అణు స్థాపన కేంద్రాలు అలాగే సదుపాయాల జాబితాను న్యూఢిల్లీ మరియు ఇస్లామాబాద్‌లలో దౌత్య మార్గాల ద్వారా నేడు ఇచ్చిపుచ్చుకున్నాయి. అణు స్థాపన కేంద్రాలు మరియు సదుపాయాలపై దాడుల నిషేధానికి సంబంధించి భారత్ మరియు పాకిస్థాన్ మధ్య కుదిరిన ఒప్పందం మేరకు ఈ ప్రక్రియ చోటుచేసుకుంది.

1988 డిసెంబర్ **31**న సంతకాలు జరిగి, **1991** జనవరి **27** నుంచి అమల్లోకి వచ్చిన ఈ ఒప్పందం ప్రకారం, ఈ ఒప్పందం పరిధిలోకి వచ్చే ఒరికొకరి అణు స్థాపన కేంద్రాలు మరియు సదుపాయాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రతి కేలండర్ సంవత్సరంలో జనవరి **1**వ తేదీన భారత్ మరియు పాకిస్థాన్ పరస్పరం తెలియజేసుకోవాల్సి ఉంటుంది. ఇరు దేశాల మధ్య ఇటువంటి జాబితాలను ఇచ్చిపుచ్చుకోవడం అనేది ఇది వరుసగా **31**వ సారి, కాగా మొట్టమొదటి మార్పిడి **1992** జనవరి **1**వ తేదీన చోటు చేసుకుంది.

న్యూఢిల్లీ
జనవరి 01, 2022

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.